# అంతర్మథనం

బలివాడ రామారావు

కాలప్రవాహంలో మరో రోజుకు ప్రాణం పోస్తూ, కెంజాయరంగులో తూర్పున సూర్యుడు వెలిగిపోతున్నాడు. సద్దుమణిగిన జీవజాలంలో నవచైతన్యం పుంజుకుంటోంది. జీవనపోరాట మార్గాల్లో గందరగోళాలు సుళ్ళు తిరుగుతున్నాయి. సోమయాజులు మాత్రం రోజూలా కాక ఆ రోజు తెల్లవారుతూనే లేచి నిత్యకృత్యాలన్నీ తీర్చుకొని సిద్ధమయ్యాడు. అతని ముఖంలో ఆనందం వెలిగి పోతోంది. ఉత్సాహం ఉరకలు వేస్తోంది. 'అరూ!రెడీయేనా?' చొక్కాకు గుండీలు తగిలిస్తూ ప్రక్కగదిలోని కోసారి తొంగి చూస్తూ భార్య అరుంధతిని తొందరపరిచాడు. 'ఆఁ.. ఆఁ.. బాబి గాడికి బట్టలు వేస్తున్నానండి. సరే... ఒక్క నిమిషం' అంత తొందరగానే సమాధానం వినిపించింది. తల దువ్వుకొని అద్దం స్టాండుపై దువ్వెన ఉంచుతూండగా 'నాన్నాలూ! నేను లెడీ...' అంటూ కొత్త బట్టల్ని సరిచూసుకుంటూ వచ్చాడు అయిదేళ్ల రవి. వాడికి కూడా తల దువ్వాడు. దేవుడి పటం దగ్గర కెళ్ళి ఊదివత్తులు వెలిగించిధూపారాధన చేయించాడు కొడుకు చేత. అలవాటు ప్రకారం ఏమి కోరకుండానే బుల్లి చేతుల్తో దణ్ణం పెట్టాడు రవి. సోమయాజులు మాత్రం తన కొడుకును బళ్ళో యీ రోజే జాయిన్ చేయబోతున్నందు వల్ల – వాడికి చదువు బాగా వచ్చి మంచి అభివృద్ధిలోనికి రావాలని కోరుకుంటూ కళ్ళు మూసుకుని మనసులోనే ప్రార్థించాడు. 'టిఫిన్ రెడీ... మీదే ఆలస్యం' అంటూ వాళ్ళ వెనుకనే వచ్చి నిల్చుంది అరుంధతి. టిఫిన్ పూర్తి చేసి, పిడపర్తి వారి పంచాంగాన్ని ఒకసారి పేజీలు త్రిప్పి చూశాడు. 'తొమ్మిది గంటలు దాటితే ముహూర్తబలం బాగుంది. ఈలోగా నేను వీధిలో కెళ్ళి పిల్లలకు పంచేందుకు బిస్కట్లూ చాక్లెట్లూ కొని పట్టుకొస్తా.' పుస్తకాన్ని అరలో పెడుతూ అన్నాడు. 'అలాగే' అంటూ చంటిది లేస్తూ ఏడుస్తూంటే తీయడానికి లోపలికి వెళ్ళింది అరుంధతి. 'మలి నాకో?' అనుమానంగా అడిగాడు రవి. 'నీకు లేకుండానే? నీకూ చెల్లాయికి కూడా పట్టుకొస్తాగా..' బుగ్గ నిమురుతూ వీధిలోనికి నడిచాడు.

* * * *

ఆ ఊరు మరీ అంత పెద్దది కాదు. చిన్నసైజు పట్టణం లాంటి పల్లెటూరు. నాలుగు ఆయిల్ మిల్లులూ, మూడు రైసు మిల్లులూ ఉన్నాయి. అవి ఎప్పుడూ ఖాళీగా ఉండవు. రెండు సినిమా హాళ్ళతో పాటు, కావలసిన హంగులన్నీ ఉన్నాయి. ఆ చుట్టుప్రక్కల గ్రామాలన్నిటికి అది వ్యాపార కూడలి. రెండు ప్రాథమిక పాఠశాలలూ, ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉన్నాయి. దాన్ని సెకండరీ స్థాయికి తీసుకొని వచ్చే ప్రయత్నంలో ఉన్నారు. ఉన్న రెండు ప్రైమరీ స్కూళ్లలోనూ, తన ఇంటికి దగ్గరలో ఉన్న స్కూల్లో రవిని జాయిన్ చేస్తే వాడి రాకపోకలకు అందుబాటులో ఉంటుంది.. కావలసినవి కొని ఆలోచించుకుంటూ ఇంటి ముఖం పట్టాడు సోమయాజులు. 'ఏఁటోయ్ యింత పొద్దుటే యీదిన బడ్డావ్?' పలకరింపుగా ప్రశ్నించారు షావుకారు రంగారావుగారు. సోమయాజులు పని చేస్తున్నది ఆయన మిల్లులోనే. తన జీవితానికి ఆధరువు చూపిన ఆయన పట్ల వినయాన్ని ప్రకటిస్తూ 'నమస్కారం సార్..... ఏఁలేదు.... యీవాళ మా అబ్బాయిని బళ్ళో వేద్దామని...'

'మంచిదే... ఏ బళ్ళో?' ఆయన కాలుస్తున్న చుట్టను పైకి తీసి ప్రశ్నించారు.

'అదే ఆలోచిస్తున్నానండి...'


'ఆలోసనా లేదు గిలోసనా లేదు. మన పాంచజన్యం మేస్టారు గారి బళ్ళో ఏసేయ్.. ఆయనయితే పిల్లోడికి రెండచ్చరాలొత్తయ్... ఉప్పుడొచ్చిన గుంటకాయి మేట్టర్లేం జెప్తార్లే... ఏసికాలం సదువులు..' వాళ్ల మీద తనకున్న అభిప్రాయాన్ని జోడిస్తూ తుపుక్కున ఉమ్మేసి, ఆరిపోయిన చుట్టకు నిప్పంటించారు అగ్గిపుల్లతో.

'అలాగేనండి... మీరు చెప్పినట్లు అక్కడే జాయిన్ చేస్తాను.'

'ఎల్లిరా మరి..' పంచె కొంగును చేత్తో పట్టుకున్నప్పుడు, రాళ్ల ఉంగరాలు తళుక్కున మెరిశాయి దర్పంగా. 'ఇదిగో పంతులూ!తరువాతో సారి కనపడు... సిన్న పనుంది' ఆజ్ఞాపించాడు ముందుకు నడుస్తూ.

'అలాగే... అలాగేనండి..' అతివినయంగా తల ఊపుతూ ఇంటి వైపు నడిచాడు.

* * * *



సమయం తొమ్మిది కావస్తోంది. మధ్యాహ్న భోజన పథకం ఎత్తి వేయటం వల్లనేమో వేసవి సెలవులు తరువాత అప్పటికి వారం రోజులయి బడి తెరచినా పిల్లలు పలుచగానే వస్తున్నారు. బడిలో కొట్టిన ప్రార్థన గంట యించుమించు జేగంటలా ఆ ఊరివాళ్లందరికి వినివస్తుంది. కాల నిర్ణయాన్ని అరనిమిషం అటూ ఇటూ కాకుండా ఖచ్చితంగా పాటించడం పాంచజన్యం మాష్టరు గారి పాలనా విధానంలో అతిముఖ్యమైన విషయం. సమితి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో, ఆయన ప్రధానోపాధ్యాయునిగా వచ్చిన తరువాత ఎంతో మార్పు వచ్చింది. అన్నిరంగాలలోనూ సమితి స్థాయిలో ఆదర్శపాఠశాలగా గుర్తింపు పొందింది. అందువల్లే ఆయన మాటంటే తోటి ఉపాధ్యాయులకే కాక ఆ గ్రామస్థు లందరికీ 'వేదవాక్కు' లాంటిది. ఆయన క్రమశిక్షణ విద్యార్థులలో స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. అధికార వర్గాలు కూడా ఆయన మాటకు విలువనిస్తాయి. ఆయన సేవలకు గుర్తింపుగా యీ మధ్యనే జాతీయ అవార్డు కూడా అందుకున్నారు. హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయునిగా సర్వీసును ప్రారంభించి, స్వయం కృషితో ఎమ్. ఏ. బి. యిడి. స్థాయికి చేరుకున్నారు. ఆయన పాఠాన్ని బోధిస్తూ ఉంటే వినాలని పిల్లలంతా ఉవ్విళ్లూరుతూ ఉంటారు. సుమారు ఐదు దశాబ్దాల జీవితాన్ని రంగరించిన, ఎన్నో అనుభవాల సారాంశం ఆయన బోధనలో నేర్పుగా చోటు చేసుకుంటుంది. మొదటి పీరియడ్ పాఠం ముగించుకొని ఆఫీస్ రూములోనికి వచ్చేసరికి–

'నమస్కారం మాష్టారూ!' అంటూ సోమయాజులు కూర్చున్న వాడల్లా లేచి నిల్చొని నమస్కారం చేశాడు. 'ఆఁ... ఏఁవిటోయ్ సోమయాజులూ... ఏఁవిటిలా వచ్చావ్?' పొడుం పీల్చిన ముక్కుని కండువాతో రుద్దుకుంటూ అడిగారు.

'ఏఁ లేదు సార్.. మా అబ్బాయిని ఒకటో తరగతిలో జాయిన్ చేద్దామని తీసుకుని వచ్చాను.'

'బాబీ! మాష్టారుగారికి నమస్కారం చెయ్' అంటూ కొడుకుని పురమాయించాడు.

'నమస్తే'... రెండు చేతులూ జోడించి వినయంగా లేచి నమస్కారం చేశాడు. రవి – చేతిలో సంచి జారిపోతున్నా కూడా.

'చిరంజీవ' చేత్తో బుగ్గను చిదుముతూ దీవించారు పాంచజన్యంగారు.

"అక్షరాభ్యాసం అయిందా?"

'నెల రోజుల క్రితమే అయింది సార్!'

"ఆఁహా... సరే కూర్చో అప్లికేషనిస్తాను. అది నింపి యిస్తే పేరు వేసేద్దాం... అయిదేళ్లు నిండాయా?" డ్రాయర్ లాగి అందులోంచి అప్లికేషన్ ఫారం ఒకటి అందిస్తూ అడిగారు.

"ఆఁ... మొన్ననే నిండాయి సార్ అయిదేళ్లూ" ఫారాన్ని అందుకుంటూ జవాబిచ్చాడు.

"సరే ... కానీ.." అంటూ రికార్డు వర్క్‌లో తల

## అమృత కవి

నేనొక పాంథుడను
నా యానాన్ని కాలం కొలువ లేదు!.
అనంతంలోకి నా ప్రయాణం
ఆరామ – విరామాలు నడుమ లేవు!!

అనాది నా పుట్టుక
తిథి నక్షత్రాదులు లేవు!
అజరామరం నా జీవితం
నిష్క్రమణ కవాటాలు లేవు!!

నిశినెఱుగను నేను
అసమాన దివ్యప్రభ నా దృష్టి!
అమృతం త్రాగిన కవిని
అఖండ విశ్వ రచన నా సృష్టి!!

–దొడ్లంకి వెంకట్రావ్

## అంతర్మథనం

దూర్చారు పాంచజన్యంగారు. అప్లికేషన్ నింపుతూ, నాల్గవ కొలమ్ వచ్చేసరికి పెన్ను నిలిచిపోయింది. అది కులానికి సంబంధించినది. ఏది వ్రాయాలి? తన కులం పేరు రాస్తే?... చెప్పుకోటానికి బాగానే ఉంటుంది అగ్రస్థానంలో. కాని – పిల్లవాడికి తెలివితేటలున్నా భవిష్యత్తు మాత్రం సున్నా... పోనీ... అరుంధతి కులం రాస్తే?... భవిష్యత్తు బంగారుపుటంలా ఉంటుందేమో?... కాని... కాని ఇంటి పేరు ఎలా? సోమయాజులు హృదయంలో అంతర్మథనం ప్రారంభమయింది. వివిధ రకాల ఆలోచనలతో తల తిరిగి పోతోంది. సరిగ్గా ఆరేళ్ల క్రితం... తన తండ్రి పలికిన నిష్ఠురోక్తులు గుర్తు కొస్తున్నాయి.

* * * *

సుబ్బరాయ శాస్త్రిగారు శుద్ధశ్రోత్రియుడు. ఆ చుట్టుప్రక్కల గ్రామాలకు అనువంశిక పురోహితుడు. సిద్ధాంతకర్త. పరమ నైష్ఠికుడు. అనసూయ ఆయనకు ద్వితీయ కళత్రం. వారికి చాలా కాలానికి కలిగిన ఏకైక సంతానం సోమయాజులు. బాల్యంలో తండ్రి వద్ద కొంత వేదం నేర్చినా, అది ఒంటబట్టేది కాదు. ఆ గ్రామంలోనే పదవతరగతి వరకూ చదివి పాసయ్యాడు. పై చదువులకు పట్నం పంపమని తల్లి. వద్దు.– పౌరోహిత్యం నేర్చుకుని వంశాన్ని ఉద్ధరించమని తండ్రి. వారి తగవులాటలో చివరికి శాస్త్రిగారి మాటే చెల్లుబాటయింది. అయిష్టంగానే తండ్రి వద్ద పౌరోహిత్యం నేర్చుకున్నా అతనికాపని నచ్చేది కాదు. తోటి సావాసగాళ్లతో కలసి అభ్యుదయ సంఘాన్ని, యూత్ క్లబ్‌లని ఏర్పరచేవాడు. ఆదర్శభావాలను ఒంటపట్టించుకొని ఆ గ్రామానికి కావలసిన ఎన్నో మంచి పనులు చేసేవాడు. యువకులలో వస్తున్న యీ మార్పు ఛాందసుడైన శాస్త్రిగారికి మాత్రం కలియుగ ప్రభావంలా గోచరించేది. కొన్ని కొన్ని ఆయనకు మరి నచ్చేవి కావు. అందరితోనూ కలసిపోవడాలు. కలగాపులగంగా తినడాలూ – తిరగడాలూ ఆయనకు నచ్చని పనుల్లో కొన్ని. కొద్ది రోజుల క్రితమే ఆయన గుండెలను మండించే దారుణ వార్త ఆయన చెవినబడింది. అదే అరుంధతి – సోమయాజుల ప్రణయ వార్త. అరుంధతి ఆ గ్రామ కట్టుబాట్లలో కడజాతి వారి పిల్ల. ఆమె తలిదండ్రులు యీ మధ్యనే క్రైస్తవం పుచ్చుకున్నారు. వాళ్లు మతంలోనికి చేరడానికి కారణం – సవర్ణులయిన హిందువుల నిరాదరణే! రూపంలో – గుణంలో వాళ్ల గూడానికే తలమానికం వంటిది. 'అరుంధతి అసలా కులంలో పుట్టవలసిన పిల్లేకాదు' అంటూ ఆ గ్రామస్థులందరూ అనుకునేవారు. పదవతరగతి చదువుతున్నపుడే సోమయాజులుతో ఆమెకు పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు పరిచయం – ప్రణయంగా మారింది. గ్రామీణ జీవితంలో ఏ విషయమూ ఎల్లకాలం దాపరికంగా సాగదు. ప్రళయం లాంటి ఆ వార్త మొదటిసారిగా విన్న శాస్త్రులుగారు అపరరుద్రుడైపోయారు. కళ్లతో అగ్నివర్షం కురిపించారు. నయనా – భయానా చెప్పి చూశారు. ఫలితం లేకపోయింది. త్రాడు బిగుసుకుంది. తండ్రి – కొడుకుల పంతాలు తారాపథానికి చేరుకున్నాయి. 'ఏది ఏమైనా ఆమెనే వివాహం చేసుకుంటాను' అని భీష్మించుకు కూర్చున్నాడు సోమయాజులు. ప్రాణం విసిగిన శాస్త్రిగారు కులబ్రష్టులకు నా ఇంట్లో స్థానం లేదు. పో! భ్రష్టుడా! తక్షణం బయటకు పో!' అంటూ చివరి బాణం వదిలారు. ఆలోచించకుండానే బయటకు వెళ్లబోతున్న కొడుకుని అడ్డుకోబోతున్న తల్లిని వెనుకకు లాగుతూ 'ఒరేయ్... నీ కిప్పుడు తెలియదురా మా బాధ... నీవూ ఒక తండ్రివైపై నీ బిడ్డల భవిష్యత్తు నిన్ను వెక్కిరిస్తున్నపుడు తెలుస్తుందిలే.. అనుభవించు నీ ఖర్మ...' అంటూ ప్రాణం వదిలారు. అది జరిగిన కొద్ది రోజుల్లోనే తల్లి కూడా కన్నుమూసింది. శాస్త్రిగారి మీదున్న గౌరవంతో ఉద్రేకులైన గ్రామస్థులు అరుంధతి గూడాన్ని తగులబెట్టారు. ఎదిరించిన వార్ని చితక బాదారు. ఇన్ని జరిగినా వారిద్దరిలో ఏ విధమైన మార్పూ లేదు. వ్యతిరేకత ఎక్కువవుతున్న కొద్దీ వారిలో పట్టుదల పెరిగింది. చివరికి అభ్యుదయ సంఘాల వారి ఆధ్వర్యంలో, కలెక్టరు గారి సమక్షంలో నిరాడంబరంగా వారిద్దరికి వివాహమయింది. ఎందరెందరో ఎన్నో విధాలుగా మెచ్చుకున్నారు. మీ ఆదర్శ దంపతులకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని ప్రభుత్వం తరఫున కలక్టరు హామీ యిచ్చారు. నగదు బహుమతి ప్రకటించారు. ఎందరెన్ని విధాలుగా హామీలిచ్చినా – క్రౌర్యం గూడు కట్టుకొన్న ఆ గ్రామస్థులందరూ వారి మీద కత్తి కట్టి సాధించడం మొదలు పెట్టారు. అక్కడే ఉంటూ వారి బాధలను తట్టుకోలేని పరిస్థితుల్లో ఆ ఊరినే విడిచి దూరంగా – చాలా

దూరంగా వెళ్ళిపోదామని బయలుదేరారు అనుకోని విదంగా షావుకారు రంగయ్యగారి చల్లని నీడ దొరికింది ఆయన మిల్లులో నే ఒక ఉద్యోగం యిచ్చి ఆదుకున్నారు కొన్ని వందల మైళ్ళ దూరంలో యిక్కడైనా ప్రశాంతంగా గడపవచ్చుని స్థిరపడిపోయారు ఇప్పటి వరకూ అంతా బాగానే జరిగిపోయింది కాని కాని ఇప్పుడిప్పుడే ఎదురౌతున్న యీ సమస్యలు, ఆ నాటి తండ్రి మాటలు వేదవాక్కుల్లా చెవిలో గింగిర్లు పెడుతున్నట్లనిపించింది

★ ★ ★ ★

నింపడం పూర్తయిందా? కంచుగంట లాంటి ఆయన గొంతు వినిపించేసరికి వర్తమానం గుర్తుకొచ్చింది 'ఏఁవిటాలొచిస్తున్నావ్?' కళ్ళజోడు సవరిస్తూ ప్రశ్నించాడు

అబ్బె ఏఁ లేదు సార్ తనకు తెలియకుండానే ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాడు ప్రక్కనే కూర్చున్న రవి, పొట్లాంలోని బిస్కట్స్ లెక్కపెడుతూ తండ్రి వైపు బిక్క మొగంతో చూశాడు

మరేఁవిటి?

ఈ రెండు కొలమ్స్ ఖచ్చితంగా నింపాలా సార్? కులం - మతం కొలమ్స్ చూపిస్తూ అడిగాడు

ఊఁ తప్పకుండా గుర్తించాలి అవి లేకపోతే అసలు జాయిన్ చేయటానికే వీల్లేదు అయినా ఆ వివరాలు రాయడానికి సంశయమెందుకూ? ఆశ్చర్యంగా అడిగాడు

నాకు తెలియకడుగుతాను చదువుకు వీటితో సంబంధం ఏమిటి సార్?

అయ్యో పిచ్చివాడా! అవి మాకు ప్రభుత్వం యిచ్చిన నిబంధనల్లో అతిముఖ్యమైనవి నీకు తెలుసా?

సమసమాజ స్థాపనే మా ధ్యేయం - అంటూన్నాయి గదా మన ప్రభుత్వాలు!

అయితే నీకు రాజకియాలను గూర్చి పూర్తిగా తెలియదన్నమాట! చూడూ? మనది ప్రజాస్వామ్య దేశం ఎన్నో రాజకియ పార్టీలు - వాటికి మరెన్నో సిద్ధాంతాలు ఏ పార్టీ ప్రభుత్వం ?సినా, సిద్ధాంతాల దారి సిద్ధాంతాలదే - పరిపాలన ?ారి పరిపాలనదే! దానికి దీనికి పొత్తు ఏ మాత్రం కుదరదు అదెలాగంటావా? ఉదాహరణకు ఒక్కటి చెబుతాను 'మద్యపాన నిషేదం' మన జాతీయ సిద్ధాంతం కాని - అమల్లో మాత్రం వీదికో ప్రభుత్వ సారాయి దుకాణం నీవూ చూస్తున్నావు కదా! మా బడి ప్రక్కనే ఒకటి అలా సందు తిరిగితే ఆంజనేయస్వామి వారి గుడి ప్రక్కనే మరొకటి చెప్పుకుపోతూ ఉంటే యిలాంటివెన్నో! భారతదేశ చరిత్రలో ఓ పాఠం చెప్తున్నట్లు వివరంగా చెప్పుకుపోతున్నారు ఏ విషయం చెప్పినా సోదాహరణంగా చెప్పందే ఆయనకు నచ్చదు అసలాయన పద్ధతే అంతే

దాని వల్ల ప్రభుత్వానికి ఆర్థిక లాభాలుండవచ్చు కాని కులం - మతం, వీటి వల్ల ప్రభుత్వానికి వచ్చే లాభమేమిటి సార్!

అక్కడే ఉంది అసలైన లాభం! కులం పేరుతో - మతం పేరుతో వర్గాలుగా విభజించి, వాళ్ళకేవో రెండు మంచి మాటలు చెప్పి వెనుకబడిన వర్గాలనో, మైనారిటీ వర్గాలనో వారిని వేరుపరచి ఏదో ఉపకారం చేస్తామని ఉద్ధరిస్తామని రిజర్వేషన్ల పేరుతో వారిని బుజ్జగించి ఓట్లను గుంజుకోవటంలో రాజకియ పార్టీలకున్న తెలివి అమోఘం! ఇది లాభం కాదని ఎవరనగలరు? కళ్ళజోడును తీసి టేబుల్ మీద ఉంచుతూ, నుదుటికి పట్టిన చెమటను రెండు చేతులతోనూ తుడుచుకున్నారు

ఇది ఒక విధంగా వర్గ విభేదానికి దారి తీస్తుంది కదా? అటువంటపుడు జాతీయ సమైక్యత ఎలా సాధ్యమవుతుందో నాకర్థం కావటం లేదు సార్!

అదా నీ సందేహం? నీకో విషయం చెప్పనా? పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం' - అని హెచ్చరిస్తూనే, 'ఉత్తేజం కోసం మా కంపెనీ సిగరెట్లనే కాల్చండి' అంటూ ప్రతి కంపెనీ ప్రచారం చేస్తున్నట్లే యిదీనూ ఇంతలో ఇంటర్వెల్ గంట కొట్టారు పిల్లలంతా బిలబిలా బయటకు పోతున్నారు పాంచజన్యం మాష్టారు వాచిని చూసుకున్నారు సమయం సరిగ్గా పదిన్నర అయింది 'అవన్నీ అలా వదిలేయ్ రాజకియాలు మనకనవసరం అప్లికేషన్ నింపేసి త్వరగా యివ్వు చాలా పనులున్నాయి' తొందరపెట్టారు

కులం - మతం, వీటి ప్రసక్తిలేని పాఠశాలలుండవా మాష్టారూ? సందేహిస్తూనే అమాయకంగా అడిగాడు 'ఏమో నాకు తెలిసినంత మట్టుకు ఎక్కడా లేవు ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రతి పాఠశాలలోనూ యిదే పద్ధతి ఇంతకూ అవి గుర్తించటం వల్ల నీకు వచ్చే నష్టమేమిటి?' నిలదిసి మరి అడిగినట్లనిపించింది చెప్పక తప్పదనుకున్నాడు బిడియంగానే, తన పరిస్థితిని సూక్ష్మంగా చెప్పాడు విషయాన్ని అర్థం చేసుకున్న పాంచజన్యంగారు కొద్ది సేపు మౌనంగా ఉండిపోయారు కొద్ది క్షణాల తర్వాత నిట్టూరుస్తూ 'సోమయాజులూ! ఇలాంటి కేసులు నేను చాలా చూశాను మిలాంటి వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొనే, యీ మద్యనే ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన విద్యాసదుస్సుల్లో మా ఉపాద్యాయ సంఘాలన్నీ, పాఠశాల ప్రవేశ దరఖాస్తుల్లో కులం- మతాలను ఎత్తి చూపే యీ కాలమ్స్‌ను తీసివేయాలని ప్రభుత్వానికి సూచించాయి అవి ఎంత వరకు అమలుకు వస్తాయో వేచి చూడాలి! అయితే అంతవరకూ నాకు తోచిన సలహా ఏమిటంటే కుటుంబానికి పెద్దవు నీవే కాబట్టి నీకు అభ్యంతరం లేకపోతే నీ కులాన్ని - నీ మతాన్ని గుర్తిస్తే ప్రస్తుతానికి సరిపోతుంది '

'ఏమంటావ్? సరే ఓ పని చెయ్ ఇంటికి వెళ్ళి నీ భార్యతో కూడా ఒకమారు సంప్రతించు ఆమె అబిప్రాయాన్ని కూడా తీసుకోవటం ఏంతైనా మంచిది '

'అలాగే సార్ ఇంటికి వెళ్ళి పూర్తి చేసి మధ్యాహ్నం తెస్తాను సార్ ' అన్నాడు ఏమి తోచక

సరే అలాగే చేయ్ అధైర్యపడకు బవిష్యత్తులో దీనికి పరిష్కారం కుదురుతుందనే ఆశిద్దాం ' ధైర్యం చెప్పాడు

నమస్కారం సార్! '

ఆఁ నమస్తే '

'రవీ! రా మళ్ళా వద్దాం ' అంటూ బాధగా చేయి పట్టుకుని బయటకు నడిపించాడు రవికి యిదంతా ఏమి అర్థం కాదు బిక్కమొగంతో నడుస్తున్నాడు

'ఏం నాన్నాలూ బడయిపోయిందా? ' అమాయకంగా అడిగేసరికి సోమయాజులు కళ్ళల్లో నీటి పొరలు అలముకొని - గమ్యం అందకారంగా కనిపించింది □

